క్లుప్తంగా

జగనన్నతోనే అన్ని వర్గాలకు న్యాయం



ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో మెట్టు యశోదమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

బ్రహ్మసముద్రం : మండలంలోని కుర్లగుండ , తీటకల్లు, యనకల్లు, రాయలదొడ్డి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోదరుడు క్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు.ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , ఎంపీపీ చంద్రశేకర్‌రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు చెలిమేపల్లి ఆంజనేయులు, రేవన్న, మైనార్టీ నాయకుడు నజీర్ , జిన్నామల్లి, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీసెల్ నాయకుడు దేవపుత్ర , రామకృష్ణ, ఎంపీటీసీ తిప్పేస్వామి , నాయకులు శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు , తిరుపాల్‌రెడ్డి, మహదేవప్ప, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన 16 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలో చేరాయి. గోవిందప్ప, ఓబన్న, వెంకటేశులు, బి.గోవిందు, లక్ష్మీదేవి, గంగమ్మ, అలివేలమ్మ, మహాలక్ష్మి, వన్నూరుస్వామి, సుధమ్మ, సరస్వతి, వరలక్ష్మి, రామాంజినమ్మ, నాగమణి, నాగమ్మ, కూల్ డ్రింక్ నాగరాజు, యశోదమ్మ, సాయి, సిద్ధార్థ వైఎస్సార్‌సీపీలో చేరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం

శెట్టూరు: మండలంలో జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి రెండు టీంలగా ఏర్పడి చింతర్లపల్లి, అయ్యగార్లపల్లి, గంటయ్య దొడ్డి, అయ్యగార్లపల్లి గ్రామాల్లో మంగళవారం నాయకులు, బూత్ కన్వీనర్లతో కలిసి ప్రచారం చేశారు. కన్వీనర్ శివన్న, నాయకులు తిప్పేస్వామి, రామకృష్ణ, ఎమ్మెస్ రాయుడు, ముత్యాలు, విజయ్‌కుమార్, శివన్న, బాబురావు, గౌరయ్య, మీసేవ బాబు, వన్నూరుస్వామి, రామాంజనేయులు, వీరాంజనేయులు, నాగరాజు, పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జంబుకేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభం

రాయదుర్గంటౌన్: పట్టణంలో కోటలో వెలసిన మహిమాన్వితుడు స్వయంభూ జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9వరకు జరుగుతాయని గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి కె.నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయంలో అంకుర్పారణ, కలశస్థాపన, రాత్రి రక్షాబంధనం, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం , అగ్ని ప్రతిష్ఠ, సాయంత్రం సూర్యప్రభ వాహనోత్సవం ఉంటుందని ఈఓ తెలిపారు.

కర్ణాటక మద్యం విక్రేత అరెస్ట్



స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

కంబదూరు: గుట్టుగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న మహిళను కంబదూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. మండలంలోని మర్రిమాకులపల్లికి చెందిన వడ్డే రామక్క అనే మహిళ గుట్టుగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ ఆంజినేయులు తన సిబ్బందితో కలిసి దాడి చేసి, 80 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోండి

ఉరవకొండ: ఈనెల 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని, అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అభ్యర్థులు డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలని ఆర్ఓ , జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్ఓ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ 25 అని, 26న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ 29 అన్నారు. మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. నామినేషన్ల దాఖలుకు 13 రకాల డాక్యుమెంట్లు తీసుకోరావాలన్నారు. ఎన్నికల నమోదు అధికారి శిరీష, ఉరవకొండ, బెళుగుప్ప తహసీల్దార్లు శ్రీనివాసులు, హనుమంతరావ్ పాల్గొన్నారు.

స్వార్థపరుడు కాలవను సాగనంపండి

• ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



డి హీరేహాళ్‌లో ఓటర్లకు అభివాదం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: టీడీపీ హయాంలో మంత్రిగా, ప్రభుత్వ విప్‌గా పదవులు అనుభవించి, నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాలవ శ్రీనివాసులును త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి, వలసదారుడైన కాలవను వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం నుంచి శాశ్వతంగా సాగనంపాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డు పైతోట ఏరియాలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వార్డు కౌన్సిలర్ పైతోట సంజీవప్ప, వైఎస్సార్ సీపీ నాయకుడు పోరాళ్ల శివకుమార్, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు.

అవినీతి, మోసం చంద్రబాబు నైజం..

మోసపూరిత హామీలు ఇచ్చి నట్టేటముంచే నయవంచకుడు చంద్రబాబును ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రజలకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస యాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు పోరాళ్ల గోవిందరాజులు, శ్రీలక్ష్మీ, డిష్ గోవిందు, శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, బండి అజయ్, ఫక్రుద్దీన్, తట్టే మంజునాథ, దేవరాజు, మంజునాథ, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, మాజీ కౌన్సిలర్లు నాగప్ప, రఘురాం, ముచ్చిగినాగరాజు, వార్డు ఇన్‌చార్జ్‌లు గంగాధర్‌యాదవ్, సునార్ ఇస్మాయిల్, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, వంశీ, రఫీక్, నాయకులు ముత్తయ్య పాల్గొన్నారు.

లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే లక్ష్యం

రాయదుర్గం(డి హీరేహాళ్): హంద్రీ-నీవా ద్వారా జీడిపల్లికి చేరే కృష్ణా జలాలను బీటీప్రాజెక్టుకు మళ్లించి, అక్కడి నుంచి నియోజకవర్గంలోని గుమ్మఘట్ట, రాయదుర్గం, డీ హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లోని మెజార్టీ చెరువులు నింపేలా ప్రణాళికలు చేపట్టామని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం డీ హీరేహాళ్ మండలంలోని హిర్దేహాళ్, మడేనహళ్లి, లక్ష్మీపురం, జాజరకల్లులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మెట్టు మాట్లాడారు.. రాయదుర్గం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే బొమ్మనహాళ్, కణేకల్లు, డి హీరేహాళ్ మండలాల్లో హెచ్ఎల్‌సీ నీరు ప్రవహిస్తున్నాయని, కృష్ణ జలాలను చెరువుల ద్వారా మళ్లించి లక్ష ఎకరాల్లో ఆయకట్టును విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. టీడీపీ హయాంలో రైతులను మోసం చేశారని, సీఎం జగనన్న రైతులను ఆదుకున్నారన్నారు.

తోడు దొంగల మాటలు నమ్మి మోసపోవద్దు..

టీడీపీలో ఇద్దరు తోడు దొంగలు ఉన్నారని, ఒకరేమో భయటకొచ్చి నన్ను తిడితే, మరొకరు తెరచాటున డ్రామాలు ఆడుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు అన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మైనార్టీ నేత రహంతుల్లా, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, బొమ్మన్న, మల్లికార్జున, సుదర్శనరెడ్డి, పరమేశ, నాగరాజు, మురడి పద్మనాభరెడ్డి, ముళీమోహన్‌రెడ్డి, సందీప్‌పాటిల్, తొండె వెంకటేశులు, చింతపండు ఆంజనేయ, మల్లప్ప, పులకుర్తి చంద్ర, కల్యం సురేష్, సురేష్‌యాదవ్, హిర్దేహాళ్ మంజు, జయరామిరెడ్డి, రమేష్, సోమన్న, నల్లబండ్ల వన్నూరప్ప, తిమ్మారెడ్డి, శివారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని నేత్రపల్లి, బేలోడు, వైద్యం గుండ్లపల్లి, రంగచేడులో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి బుధవారం ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి తెలిపారు.



రాతిబావి వంకలో వైఎస్సార్‌సీపీలో చేరిన దృశ్యం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

టీడీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

రాయదుర్గంటౌన్: విలువలు, విశ్వసనీయతతో పాలన సాగిస్తున్న వైఎస్ జగన్ వెంటనే జనం ఉన్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో చెక్‌పోస్టు ఏరియాలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని టీడీపీకి చెందిన యువరాజు, పెద్ద సుంకన్న, రాజశేఖర్, తిప్పకృష్ణ, సుంకన్న తదితరుల ఆధ్వర్యంలో ఎరుకల, దాసరి, ఈడిగ, బీసీలు దాదాపు 300 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరంతా మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వైఎస్సార్ సీపీ నాయకుడు పోరాళ్ల శివకుమార్,కౌన్సిలర్లు పోరాళ్ల గోవిందరాజులు, పైతోట సంజీవప్ప, శ్రీలక్ష్మీ, ప్రతాప్, శ్రీనివాసరెడ్డి, నాయకులు పైతోట రఘు, రఘురాం, నాగప్ప, ముచ్చిగి నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 45 కుటుంబాలు చేరిక

రాయదుర్గం రూరల్: మండలంలోని రాతిబావి వంకకు చెందిన కురుబ శివశరణ 45 కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. కురుబ శివశరణతో పాటు హనుమంతప్పగారి తిప్పేస్వామి, చిక్కణ్ణ, నాగరాజు, మురిడప్ప, సీతాపతి, తిప్పేస్వామి, గొల్ల ముళ్లగిరి, బోయ రామాంజనేయులు, బేజుల హేమ్లానాయక్, గొల్ల చిక్కన్న, రామకృష్ణ తదితరులను మెట్టు పార్టీలోకిచేర్చుకున్నారు.

మాల్యంలో మెట్టు విశ్వ ప్రచారం

కణేకల్లు: మండలంలోని మాల్యంలో మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇమాంవలీ, పాటిల్ బ్రహ్మనందరెడ్డి, మర్రేగౌడ్, ఖాదర్‌వలీ, హంపన్నగౌడ్ మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న నాయకులు టీ.కేశవరెడ్డి, తిమ్మప్పచౌదరి, మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి, హనుమంతరావు, భాస్కర్ రెడ్డి, కోకుర్తి భాస్కర్‌రెడ్డి, ఫణీంద్రగౌడ్, పాటిల్ చెన్నకేశవరెడ్డి, గోపాల్‌రెడ్డి, హళ్లినాగరాజు, హుసేన్, తిప్పయ్య, గిరి, భాషా, చంద్ర, విజయ్, జైపాల్, యల్లప్ప, అంజి, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, హనుమంతరెడ్డి, రవూఫ్, రహీమ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం : మండలంలోని టీడీపీ కంచుకోటగా పిలువబడే ఎర్రప్ప దొడ్డి గ్రామం నుంచి గొల్ల బాలయ్య , బసయ్య, వెంకటేశులు, బాలకృష్ణ , బొజ్జయ్య, రవి , బలికొండ బసయ్య కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య , నేత ఉమామహేశ్వరనాయుడు సమక్షంలో పార్టీలో చేరారు.

అడుగడుగునా నీరా'జనం'

• అరవకూరు, గొటుకూరులో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ ప్రచారం



అరవకూరులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: మండలంలోని అరవకూరు, గొటుకూరు పంచాయతీల్లో ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులు పట్టి, స్వాగతం పలికారు.

విశ్వేశ్వర రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఆయా గ్రామాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారని గుర్తు చేశారు. చంద్రబాబు మాదిరి అమలు కాని హామీలను చెప్పి ప్రజలను మభ్యపెట్టే వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకొచ్చాక అరవకూరుకు రూ.75 లక్షలతో తారు రోడ్డు, సంక్షేమ పథకాలు, పింఛన్ల పంపిణీకి సంబంధించి సుమారు రూ.15 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. గొటుకూరుకు సుమారు రూ.1.50 కోట్లతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అరవకూరు సర్పంచ్ రామాంజనేయులు, గొటుకూరు సర్పంచ్ ఆశాలత, ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ దేవ, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు సుబ్బారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, నల్లపరెడ్డి, హరీష్, రాజన్న, హనుమంత రెడ్డి, రామాంజనేయులు, నాగిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఓబులేసు, గోవింద్, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్‌వి చిల్లర రాజకీయాలు

కూడేరు: పయ్యావుల కేశవ్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని ఉరవకొండ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వేశ్వర రెడ్డి అరవకూరు, గొటుకూరు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము ప్రజల కోసం రాజకీయం చేస్తే.. పయ్యావు కేశవ్ కేవలం ఎన్నికల కోసమే రాజకీయాలు చేస్తాడన్నారు. గత ఎన్నికల సమయంలో ఒక పట్టాపై 14 సర్వే నంబర్లు వేయించి, దొంగ పట్టాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత కేశవ్‌దన్నారు. ఓటర్లను, అధికారులను భయభ్రాంతులకు గురి చేసి, ఈ ఎన్నికల్లో గెలవాలని కేశవ పగటి కలలు కంటున్నాడన్నారు. నియోజక వర్గ ప్రజల్లో చైతన్యం వచ్చిందని, ఎన్నికలప్పుడే కనిపించే కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉరవకొండలో ఈసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.



కూడేరు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక

కూడేరు: మండల పరిధిలోని మరుట్ల-2 కాలనీకి చెందిన టీడీపీ నేతలు శివతో పాటు పలువురు అరవకూరులో ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలోకి చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బయపరెడ్డి, శ్రీనివాసులు, పరమేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నీలకంఠ రెడ్డి , తుప్పటి హరీష్, దేవ తదితరులు పాల్గొన్నారు.

అవ్వా...ఈసారి కూడా ఫ్యాన్‌కే ఓటేయండి



ముదిగల్లులో ప్రచారం చేస్తున్న అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా, నాయకులు

• ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కళ్యాణదుర్గం: 'అవ్వా.... ఈసారి కూడా ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలి...ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చాం. ప్రతి ఇంటికీ పథకాలు నేరుగా అందుతున్నాయి.. వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించండి' అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లులో పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీతో జరిగిన లబ్ధిపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్లు కుర్రా రాము, హేమావతి, సురేష్, లక్ష్మన్న, సీనియర్ నాయకులు దొణస్వామి, తిరుమల వెంకటేశులు, రామచంద్ర, సుధీర్, గోళ్ల సూరి, స్థానిక నాయకులు నరేంద్ర రెడ్డి, కేశవరెడ్డి, ధనుంజయ, పురుషోత్తం, భీమలింగ, లోకేష్ రెడ్డి, దొడగట్ట నారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, కిరీటి, ఇటుకల నాగరాజు, పరంధామరెడ్డి, వెలుగు నాగరాజు, దివ్య, మంజుళ, ఎర్రిస్వామి, మంజు, ఉమేష్, నల్లప్ప,అక్కులప్ప, మంజునాథ్ చౌదరి, రాము, మురళి, మల్లి, సూరి, గోవిందప్ప, రామిరెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఉమ

రేపు ఎంపీ పర్యటన

కళ్యాణదుర్గం రూరల్: శీబాయి, గోళ్ల పాతచెరువు, ఓబుళాపురం, మానిరేవు, నుసికొట్టాల, కదరంపల్లి, బాల వెంకటాపురం, పింజిరి కొట్టల, కడదరకుంట, మంగలకుంట, తిమ్మసముద్రం గ్రామాల్లో పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ సర్వోత్తం తెలిపారు.

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధలోని కొండాపురం గ్రామానికి చెందిన 10 కుంటుబాలు, ఓబుళాపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు మంగళవారం ఉమా క్యాంప్ కార్యాలయంలో ఉమా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

కూడేరు: కూడేరు స్వయంభు జోడు లింగాల సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఈఓ రమేష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 17న కలశ స్థాపన పూజలు , 18న ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, 19న వ్యాఘ్ర వాహనంపై, 20న నెమలి వాహనం, 21న నంది వాహనంపై, 22న ఐరావత వాహనంపై ఊరేగింపు ఉంటుందన్నారు. 23న మడుగు తేరు, రథోత్సవం, 24న అశ్వ వాహనంపై ఊరేగింపు, 25న వసంతోత్సవం ఉంటుందన్నారు.

నోరు అదుపులో పెట్టుకో కాలవ



కళ్యాణదుర్గంలో మాట్లాడుతున్న నాయకులు



శెట్టూరులో మాట్లాడుతున్న వాల్మీకులు



బ్రహ్మసముద్రంలో మాట్లాడుతున్న నాయకులు


కళ్యాణదుర్గం: 'టీడీపీ ప్రభుత్వంలో ఎంపీగా... ఎమ్మెల్యేగా... మంత్రిగా పనిచేశావు. ఎంపీగా ఉన్నప్పుడు నిధులు ఎంత మేర తెచ్చావు? ఎంత ఖర్చు పెట్టావు? రాజకీయాల కోసం దిగజారి నీచంగా మాట్లాడితే సహించేది లేదు..నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు' అంటూ టీడీపీ నేత కాలవ శ్రీనివాసులుపై వాల్మీకి సంఘం నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం కళ్యాణదుర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీగా, మంత్రిగా పనిచేసిన కాలవ ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తి నిర్లక్ష్యం చేశాడని మండిపడ్డారు. టీడీపీ నేత బాదన్న చనిపోతే ఆ కుటుంబానికి ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేకపోయాడన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఏ ఒక్క నిరుపేదకైనా ఇల్లు కట్టించావా అని నిలదీశారు. వాల్మీకులు ఎంతో మంచివాళ్లని, అలాంటి కులంలో పుట్టిన తలారి రంగయ్యను విమర్శించే హక్కు కాలవకు లేదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు ఎంపీగా ఢిల్లీ చట్టసభల్లో గొంతు విప్పిన ఏకైక నేత ఎంపీ రంగయ్య అని గుర్తు చేశారు. ఎస్టీలకు అన్యాయం జరగకుండా రిజర్వేషన్లు పెంచాలని పార్లమెంట్‌లో మాట్లాడారన్నారు. వాల్మీకులను కేవలం ఓటు బ్యాంకుగానే టీడీపీ వాడుకుందన్నారు. అగ్రవర్ణాలతో చేతులు కలిపి ముడుపుల కోసం నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రాయదుర్గం ప్రాంతానికి ఎంపీ కోటా కింద రూ.27.86 కోట్ల ఎంపీ నిధులను రంగయ్య ఖర్చు చేశారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీలు బొమ్మన్న, రాధాస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సర్వోత్తమ, పార్టీ సీనియర్ నాయకులు నారాయణపురం వెంకటేశులు, తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్ పరమేశ్వరప్ప, గణేష్, గోళ్ల సూరి, బిక్కి హరి, తలారి సత్తి, రఘు, హనుమంతప్ప, మల్లికార్జున, రామ్మూర్తి, బొమ్మలింగ, ఇటుకల నాగరాజు, ఆంజనేయులు, రాము, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకుల ద్రోహి కాలవ శ్రీనివాసులు

కుందుర్పి: వాల్మీకుల ద్రోహి కాలవ శ్రీనివాసులు అని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, మాజీ జెడ్పీటీసీ ఈరన్న, మలయనూరు, బసాపురం సర్పంచులు ఓబన్న, బొమ్మయ్య వాల్మీకి నాయకులు పెద్ద ఓబిలేసు తదితరులు అన్నారు. కేవలం అధికార దాహంతో టీడీపీ పంచన చేరిన కాలవ.. ఎంపీ రంగయ్యపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మ కాలవ

శెట్టూరు: చంద్రబాబు చేతుల్లో కాలవ శ్రీనివాసులు కీలుబొమ్మ అని వైఎస్సార్‌సీపీ వాల్మీకిసంఘం నాయకులు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అవినీతి మరకలున్న కాలవ.. నిజాయతీకి మారుపేరైన రంగయ్యను విమర్శించే స్థాయి లేదన్నారు. వాల్మీకులను అడ్డుపెట్టుకొని ఎదిగిన కాలవ.. చంద్రబాబుకు బానిసగా ఉంటూ కులాన్ని తాకట్టు పెట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు తిప్పేస్వామి, వీరాంజినేయులు, రామాంజనేయులు, ఎంపీటీసీ నరసింహులు, నాయకులు విజయకుమార్, పెద్దింటి మంజునాథ, మల్లికార్జున, మూలింటి పాలయ్య, వెంకటరమణ, నాగరాజు, మల్లికార్జున, నాగేంద్ర, మాకొడికి నాగరాజు, అంజయ్య, చింతర్లపల్లి రామంజనేయులు, చిన్నమల్ల, వన్నూరుస్వామి, రామస్వామి, లింగమయ్య పాల్గొన్నారు.



బొమ్మనహాళ్‌లో మాట్లాడుతున్న నాయకులు

తలారి రంగయ్యపై విమర్శలు చేస్తే సహించం

బ్రహ్మసముద్రం : సౌమ్యుడు..నిత్యం ప్రజల్లో ఉండి, ప్రజా సమస్యలపై స్పందించే ఎంపీ తలారి రంగయ్యపై విమర్శలు చేస్తే సహించేదిలేదని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును వాల్మీకి సంఘం నాయకులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వాల్మీకి సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు భైరసముద్రం లక్ష్మన్న , మండల యూత్ కన్వీనర్ రాము, బీసీ సెల్ కార్యదర్శి సంజీవ , మండల రైతు సంఘం ఉపాధ్యక్షుడు తిప్పేస్వామి, జనార్దన , పాలయ్య, హను మంతు, అంజనేయ, మంజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రంగయ్యను విమర్శించే హక్కు కాలవకు లేదు

బొమ్మనహాళ్: ఎంపీ రంగయ్యను విమర్శించే హక్కు కాలవకు లేదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉద్దేహాళ్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వాల్మీకి సంఘం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుండా అడ్డుకున్నది మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులేనఅన్నారు. ఎన్నికల్లో రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులను వాల్మీకులే ఓట్లతో బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకులు కృష్ణ, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, తిప్పేస్వామి, రామకృష్ణ, చిదానంద, కేశన్న, జలేంద్రర్, వన్నూరుస్వామి, దేవన్న, రాముడు, సుధాకర్, తిప్పేస్వామి పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

రాయదుర్గంటౌన్: పట్టణంతోపాటు నియోజకవర్గంలోని రామాలయాల్లో 17న శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నారు. పట్టాభి సీతారామస్వామి ఆలయంలో కల్యాణోత్సవానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. పట్టణంలోని కోదండ రామస్వామి ఆలయం, నగరేశ్వర స్వామి ఆలయంలో సీతారామ ఆలయం, లక్ష్మీబజార్‌లోని లక్ష్మీనారాయణ స్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

సంక్షిప్త సమచారం

ఖాజీని తొలగించాలని ఆందోళన

బొమ్మనహాళ్: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద కల్లుహాళ ఖాజీగా ఉన్న యుసఫ్‌వలిని ఖాజీగా నియమించడంపై ముస్లింలు ఆందోళన చేశారు. కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, మైనార్టీ నాయకులు సర్మస్‌వలి, షఫీ, ఖాజీ మహ్మద్, రఫీ, సైపుల్లా, బాబాఫక్రుద్దీన్, సులేమాన్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: మే నెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టణంలోని నార్త్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ర్యాలీ చేశారు. పట్టణ ప్రధాన రహదారుల్లో విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలోహెచ్ఎం గాయిత్రి, ఉపాధ్యాయులు చల్లా కిరణ్, రాజేశ్వరి, నాగరాజు నాయక్‌పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

వజ్రకరూరు: మండలంలోని ఛాయాపురం గ్రామానికి చెందిన ఏడుగురు వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. వలంటీర్లు బి.మధు, లింగరాజు, ఉమాపతి, జయలక్ష్మి, గీతాంజలి, ఎల్లమ్మ, రోజా తదితరులు రాజీనామా చేశారు.

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 11వ సచివాలయం పరిధిలో 23,24 వార్డుల వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. వలంటీర్లు సుధ, సునీత, సురేష్, మమత, మల్లేశ్వరి, నాగలక్ష్మి, సయ్యద్ గౌస్‌బీ, శ్రావని, ఇందు, అరుణ, పవన్ కుమార్, డేవిడ్, చక్రి, రాఘవేంద్ర, వన్నూరుస్వామి రాజీనామా చేశారు.

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధలోని మానిరేవు గ్రామ పంచాయతీకి చెందిన మారుతి, మల్లికార్జున, మలోకన్న, శకుంతుల, త్రివేణి సోముశేఖర్, గోవిందు మంగళవారం రాజీనామా చేశారు.

కుందుర్పి: మండలంలోని తెనగల్లు గ్రామ సచివాలయ పరిధిలోని 14 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బెళుగుప్ప: మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ సుబ్బరాజు, ఈఓఆర్‌డీ మాధవరెడ్డి స్థానిక అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. రామసాగరం, జీడిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 195,196, 199పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ శివారెడ్డి, సెక్టోరియల్ అధికారి దామోదర్, పంచాయతీ సెక్రటరీ శోభన్‌బాబు, బీఎల్ఓ ఎర్రిస్వామి పాల్గొన్నారు.

నాటుసారా ఊట ధ్వంసం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని తిమ్మసముద్రం సమీపంలోని పెన్నానదిలో 1000 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం చేసినట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. తిమ్మసముద్రం గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులును అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని గ్రామ శివారులో నాటుసారా స్థావరాలపై ఎస్ఐ శివ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం దాడి చేశారు. 300 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశారు.

13 మంది జూదరుల అరెస్ట్

రాయదుర్గం రూరల్: మండలంలోని డి.కొండాపురంలో 13 మందిని జూదరులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.12,200 నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు.